క్లుప్తంగా

మృతుల కుటుంబానికి పరామర్శ


నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం: మండలంలోని 49 కొత్తపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ మహిళ కార్యకర్త సంపూర్ణమ్మ (87) శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. సమాచారం అందుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ తరఫున ఆదుకుంటామని భరోసా కల్పించారు. మంత్రి వెంట మండల స్థానిక సర్పంచ్ ఢిల్లయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ సర్పంచ్ విజయబాబు, కోఆప్షన్ మెంబర్ ఏసయ్య, కోటిరెడ్డిబాబు, గోవిందరెడ్డి, మార్కొండయ్య, దొరస్వామి, డిసెంబర్‌శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సీఎం జగనన్న బాసట


భార్గవిని సత్కరిస్తున్న నాయకులు

వెదురుకుప్పం: పేద విద్యార్థులకు బాసటగా ప్రభుత్వ స్కూళ్లు నిలిచినట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయరెడ్డి అన్నారు. మండలంలోని పాతగుంట పంచాయతీ బుట్టిరెడ్డికండ్రిగకు చెందిన ధనపాల్ కుమార్తె జే.భార్గవి పీలేరు గురుకుల పాఠశాలలో చదువుతూ ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్ష ఫలితాల్లో 592 మార్కులు సాధించింది. దీంతో గ్రామానికి వెళ్లి భార్గవిని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న సర్కారు స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో మార్చి పేద పిల్లల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసినట్లు గుర్తు చేశారు. ఒక పేదింటి బిడ్డ ప్రభుత్వ పాఠశాలలో చదివిన భార్గవి 592 మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ, నాయకులు వెంకటేశ్, హేమంత్, నవీన్, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

గురునాథరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం


గురునాథరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పెనుమూరు(కార్వేటినగరం): పెనుమూరు మండలం కత్తిరెడ్డిపల్లెకు చెందిన టి.గురునాథరెడ్డి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర రెడ్డి కత్తిరెడ్డిపల్లెకు వెళ్లి గురునాథరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీకి గురునాథరెడ్డి మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, ఏఎంసీ చైర్మన్ కమలాకరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ సుధాకరరెడ్డి తదితులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం


ఉగ్రాణంపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

పెనుమూరు(కార్వేటినగరం): రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంను చేసుకుందామని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగరరెడ్డి అన్నారు. శనివారం పెనుమూరు మండలం ఉగ్రాణంపల్లె, సామిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి ఆదేశాల మేరకు కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు దొరస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవింద రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర రెడ్డి, దూది మోహన్, లోకేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, సర్పంచ్‌లు దూది వెంకటేశులు, జయచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, ఉగ్రాణంపల్లె రవిచంద్రారెడ్డి, పి.దివాకరరెడ్డి, ఐ.జగపతిరెడ్డి, పార్థసారథిరెడ్డి, జయరామరెడ్డి, సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, రోహిత్ విష్ణు, లోకేష్‌రెడ్డి, కమలనాథరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం.. సాక్షాత్కారం..

- చెప్పాడంటే చేస్తాడంతే.. దట్ ఈజ్ జగన్ అంటున్న ప్రజలు
- సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరింత లబ్ధి చేకూరేలా మేనిఫెస్టో
- దేశంలోని అన్ని రాజకీయ పార్టీల చూపంతా ఏపీ వైపే
- విద్య, వైద్యం, వ్యవసాయం, అభివృద్ధి, పేదలందరికీ ఇళ్లు, నాడు–నేడు, మహిళా సాధికారత, సామాజిక భద్రతకు ప్రాధాన్యత
- సర్వత్రా హర్షాతిరేకాలు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేస్తారని తెలిసి శనివారం ఉదయం నుంచి యావత్ ఏపీ ప్రజానీకంతో పాటు అన్ని రాజకీయ పార్టీల నేతలు టీవీల ముందు కూర్చుండిపోయారు. చేయగలిగినవే చెప్తాం అని ముందే జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. నవరత్నాల పథకాలను కొనసాగిస్తూనే పరిధి పెంచారు. – విద్య, వైద్యం, వ్యవసాయం, అభివృద్ధి, పేదలందరికీ ఇళ్లు, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మేనిఫెస్టో విడుదల చేయడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. – నగరి/పుత్తూరు/కార్వేటినగరం/వెదురుకుప్పం/శ్రీరంగరాజపురం/ పెనుమూరు/పాలసముద్రం

మా అత్త చనిపోతేనే ఇస్తామన్నారు



గతంలో టీడీపీ అధికారంలో వచ్చిన తరువాత ఒక నెల పెన్షన్ వచ్చింది. మరుసటి నెలలోనే నా కార్డులో మా అత్త పేరుందన్న సాకుతో ఆపేశారు. నాలాంటి పరిస్థితే మరో ఏడుగురికి ఉంటే వారికి పెన్షన్ ఇచ్చారు. ఏంటని అడిగితే జన్మభూమి కమిటీ వారితో అనుమతి తీసుకురా అన్నారు. వాళ్ల వద్దకు వెళ్తే నువ్వు మా పార్టీకి ఓటు వేయలేదు.. మీ అత్త చచ్చిపోతే వచ్చి మాకు చెప్పి మా పార్టీ సభ్యత్వం తీసుకుని ఆ కార్డు నాకు ఇవ్వు అప్పుడు నీకు పెన్షన్ పెట్టిస్తా అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక నాకు కార్డు విభజించి ఇచ్చారు. ఇంటి వద్దకే పెన్షన్ తెచ్చి ఇస్తున్నారు. ఈరోజు పింఛన్ పెంచుతా అన్నాడు జగన్. చెబితే చేస్తాడు మాకు.

–బుచ్చమ్మ, ముడిపల్లి, నగరి మండలం

పార్టీ సభ్యత్వం ఉందా అని అడిగారు..



గత ప్రభుత్వంలో ఏ పని జరగాలన్నా జన్మభూమి కమిటీలదే పెత్తనం. అప్పట్లో పింఛన్లు టీడీపీ వారికే ఇచ్చేవారు. నేను పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా నాకు పింఛన్ మంజూరు చేయలేదు. అడిగితే నేను టీడీపీ సభ్యత్వం తీసుకుని ఆ కార్డు పెట్టాలన్నారు. అలా నాకు పెన్షన్ రాకుండా చేశారు. ఈ ప్రభుత్వం రాగానే నా ఇంటివద్దకే వచ్చి వివరాలు నమోదు చేసుకుని ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ వచ్చింది. – టి.రామచంద్రరాజు, జీఎస్ కండ్రిగ, నిండ్ర మండలం

మాకు మేలు జరుగుతోంది..



నా మనవడు సీఎం జగన్ కరోనా సమయంలో కూడా వలంటీర్లతో మాకు సేవలు అందింపజేశారు. గతంలో రోజుల తరబడి కార్యాలయాలు, నాయకులు, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాడు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఇంటి వద్దకే వచ్చి వలంటీర్ పెన్షన్ ఇస్తున్నారు. ఎంతోమంది నాలాంటి వృద్ధులకు మేలు జరుగుతోంది. అమలు చేయలేని హామీలతో చంద్రబాబు మమల్ని మోసం చేయడానికి వచ్చాడు. జగన్‌తోనే మాకు మంచి జరుగుతోంది.

–బుదతమ్మ, (పెద్దతయ్యూరు, శ్రీరంగరాజపురం)

మాట ఇస్తే చేస్తారు..



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా చెబితే తప్పకుండా చేస్తారనే నమ్మకం అందరిలోనూ ఉంది. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారు. పింఛన్ మొత్తం చెప్పినట్లే పెంచుకుంటూ వచ్చారు. జనవరి నుంచి పెంచిన పింఛన్ రూ.3 వేలు ఇస్తూ వచ్చారు. ఈ ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో రూ.3 వేలు నుంచి రూ.3500 పెంచుతున్నట్లు హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారు. చంద్రబాబు తన జీవితంలో మేనిఫెస్టోను, హామీలను ఇలా అమలు చేయలేదు. – సీ.మునినాదయ్య, పాదిరికుప్పం, కార్వేటినగరం

కమీషన్ ఇస్తేనే..



గత టీడీపీ ప్రభుత్వ పాలనలో జన్మభూమి కమిటీలకు కమీషన్ ఇస్తేనే పనులు జరిగేవి. ప్రభుత్వ పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీ సిఫార్సు కావాలి. వారి వదకు వెళ్తే కమీషన్ ఇస్తే తప్ప పనులు జరిగేవి కాదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. అర్హత ఉంటే చాలు వలంటీర్లు సంక్షేమ పథకాలను ఇంటికే వచ్చి ఇస్తున్నారు.

–ఆర్ముగం, పాలసముద్రం దళితవాడ ఆరుముగం

చంద్రబాబు మోసగాడు



చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తాడు. ఎన్నికలప్పుడు మాత్రం ప్రజలు గుర్తుకొచ్చి నమ్మించే ప్రయత్నం చేస్తాడు. ఎన్నికలు అయ్యాక ప్రజలను వేధిస్తాడు. కానీ జగన్ చెప్పాడంటే దాన్ని కచ్చితంగా అమలు చేసి తీరుతాడు. అధికారం కోసం ఏది పడితే అది చెప్పి నమ్మకద్రోహం చేయడు. ప్రజలను వంచించడం చంద్రబాబు నైజం. కానీ జగన్ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేశాడు.

– సరోజ, వృద్ధురాలు, కేవీఎం అగ్రహారం, వెదురుకుప్పం.

మాట ఇస్తే చేస్తాడు జగనన్న



నాకు పెళ్లి అయిన నాటి నుంచి అద్దె ఇంట్లోనే ఉంటున్నాం. నా భర్త కూలి పనికి వెళ్తాడు. మాకు సొంతిల్లు అనేది ఓ కలగా ఉండేది. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల వారికి ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదు. ఓసారి నిలదీసి అడిగితే టీడీపీ సభ్యత్వం తీసుకోండి ఇంటి స్థలం వస్తుందని చెప్పారు. మాకు ఆశ్చర్యం వేసింది. ఇలాంటి నిబంధనలు ఏమీ లేకుండానే నేటి జగనన్న ప్రభుత్వంలో నాకు ఇంటి పట్టా ఇచ్చి స్థలం చూపించారు. ఇల్లు కట్టుకోవడానికి ప్రోత్సహించారు. మాట ఇస్తే చేస్తాడు జగనన్న. –ఎం.లత, కల్లూరు గ్రామం, వడమాలపేట మండలం

చేయగలిగిందే చెప్పారు



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యంగా ఉంది. చేయగలిగిందే చెప్పారు. అధికారం కోసం అంతులేని వాగ్దానాలు ఇవ్వలేదు. ఇది జగన్‌మోహన్‌రెడ్డి మార్కు. ఎందుకంటే ఆయన చెబితే చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉంది. గత ఎన్నికల సందర్భంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో 99 శాతం నెరవేర్చి తన మాట నిలుపుకున్నారు. ఈసారి మాట నిలుపుకుంటాడు. –జి.ఆర్ముగం, కె.ఎం.అగ్రహారం, పుత్తూరు మండలం

జగనన్నతోనే ప్రజా సంక్షేమం

కార్వేటినగరం: ప్రజాసంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. శనివారం కృష్ణాపురం పంచాయతీలో ఎంపీపీ లత, సర్పంచ్ ధనశేఖర్‌వర్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు, మహిళలు ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రతిభా గాంధీని శాలువలతో సన్మానించి, పూలవర్షం కురిపించి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరి ఉంటున్న తమ సోదరి కృపాలక్ష్మిని గెలిపించుకోవాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని పేదరికాన్ని పూర్తిగా అరికట్టేందుకు నేడు సీఎం జగనన్న సంక్షేమ పథకాల విలువలను పెంచి మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి..

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికీ సంక్షేమాలు మళ్లీ అందాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని సూచించారు. ఈ క్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటా శాలువలు కప్పి, మంగళ హారతులు పట్టి ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ, జిల్లా కోశాధికారి ధనుంజయరెడ్డి, సర్పంచ్ రాధికారెడ్డి, రాష్ట్ర టెలికాం ప్రధాన కార్యదర్శి బండి జగదీష్‌రెడ్డి, రుక్మాంగదరెడ్డి, నాదమునిరెడ్డి, కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రాజు, వెంకటేష్, చందురాజు, విజయులురెడ్డి, స్టీఫెన్, శేషాద్రి, దాము ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


ఏఎమ్మార్ కండిగలో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం కూతురు ప్రతిభాగాంధీ


వైఎస్సార్‌సీపీ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

నిండ్ర: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరోమారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఎంపీపీ దీప, రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్ అన్నారు. శనివారం కర్వరవేడు పంచాయతీలోని దళితవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు సీఎం జగనన్న అని తెలిపారు. అందుకే మరోమారు జగనన్నను సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. నగరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రోజాను మరోమారు గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ శుభ, మండల కన్వీనర్ వేణురాజు, ఎంపీటీసీ విజేష్, కో–ఆప్షన్ సభ్యులు అనిల్, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, దామోదరం, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, సుధాకర్, గోవర్ధన్ రెడ్డి, సత్యరాజ్, మహేష్, గోవిందమ్మ, సుబ్రమణ్యంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కర్వరవేడులో ప్రచారం చేస్తున్న నాయకులు

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

పాలసముద్రం: సంక్షేమం, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.శివప్రకాష్ రాజు, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కన్నికాపురం, వీర్లగుడి, మహదేవపురం, గుట్టమీద ఇండ్లు గ్రామంలో సర్పంచ్ లిల్లీ, వైస్ ఎంపీపీ-2 పుష్ప నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు గ్రామస్తులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాయమాటలతో మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతు భరోసా చైర్మన్ పోలయ్య, ఎంపీటీసీ గోవిందరాజ్, శరవణన్, సుధాకర్, నాయకులు ధనుంజయరెడ్డి, షణ్ముగరెడ్డి, వరదరాజు, చంద్రశేఖర్ రాజు, సుమన్, వేణు, ఆనందన్, మనోహర్, రవిరెడ్డి, కుట్టి, రాజామణి, రవిరెడ్డి, సిద్ధమండడి, ఆనంద్, ప్రకాష్, భాస్కర్, గోపాల్, కృష్ణయ్య, కుమార్, నరసింహనాయుడు, కుమార్, మురళి పాల్గొన్నారు.



కన్నికాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

నివాళి


బాధిత కుటుంబసభ్యులను ఓదార్చుతున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

విజయపురం: మండలంలోని విజయపురం దళితవాడకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చిన్నయ్య, బూచివానత్తం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రేణుయాదవ్ శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. మంత్రి భర్త ఆర్‌కే సెల్వమణి, ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి ఆయా గ్రామాలకు వెళ్లి వారి మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వారితో స్థానిక నేతలు ఉన్నారు.

ఎన్నికల ఖర్చుల వివరాలను రాయండి


మాట్లాడుతున్న ఎన్నికల అధికారులు

నగరి: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వారు చేసే ఖర్చులకు సంబంధించిన పుస్తకాలను నిర్వహించాలని 170 నగరి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వెంకట రెడ్డి, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు శ్రీనివాస్ కన్నా అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖర్చులకు సంబంధిత పలు అంశాలను చర్చించారు. అభ్యర్థులంతా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలన్నారు. ఖర్చులను ఒక పుస్తకంలో నమోదు చేస్తూ రావాలన్నారు. పాంప్లేట్స్, పోస్టర్స్ ప్రింటింగ్ నియమాలు పాటించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కోరారు. ప్రతి అంశాన్ని పరిశీలించేందుకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు కూడా వచ్చి చేరాయని వాటిని స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో భద్రత నడుమ ఉంచామని తెలిపారు.

నేడు కృపాలక్ష్మి ప్రచారం

వెదురుకుప్పం: మండలంలోని అగ్గిచేనుపల్లె గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కృపాలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి శనివారం తెలిపారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ సీనియర్ నేత


మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మీనాక్షి, రామచంద్రారెడ్డి దంపతులు

పుత్తూరు: వడమాలపేట మండలం టీసీఅగ్రహారం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత వి.రామచంద్రారెడ్డి, వి.మీనాక్షి దంపతులు తన అనుచరులతో కలిసి శనివారం పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మాజీ మంత్రి, దివంగత టీడీపీ నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు ప్రధాన అనుచరుడిగా రామచంద్రారెడ్డికి మంచి పేరు ఉంది. అలాంటి వ్యక్తి వైఎస్సార్‌సీపీలోకి చేరడంతో వడమాలపేట మండలంలో టీడీపీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి, మంత్రి రోజమ్మ చారిటబుల్ ట్రస్ట్‌చే చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రోజమ్మ గెలుపుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో నరేంద్రబాబు, వెంకటేష్‌బాబు ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే ఇంటి వద్దకే సంక్షేమం


టీడీపీ, జనసేన నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

- ఒక్కసారి ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎన్నికల ప్రచారంలో కృపాలక్ష్మి

శ్రీరంగరాజపురం: కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం, ఉడమాలకుర్తి పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ యుత్ జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమె ప్రచారం నిర్వహించారు. ప్రజలు అడుగడుగునా మంగళ హారతులు పట్టి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజల ఇళ్ల వద్దకే సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. అలా కొనసాగాలంటే ఈ ఎన్నికల్లో సీఎం జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాలన్నారు. సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల ప్రగతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా లేనిపోని ఆరోపణలు చేస్తూ జగన్ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు.

35 కుంటుంబాలు పార్టీలో చేరిక..

మండలంలోని వెంకటాపురం, ఉడమలకుర్తి, పాదలపల్లి గ్రామాల్లో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన దాదాపు 35 కుంటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ సభ్యులు రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచులు చిట్టి, విజయ, అనిత, ఎంపీటీసీ సభ్యులు ఏసమ్మ, మాజీ ఎంపీపీ సుగుణ, మాజీ సర్పంచ్ చిరంజీవిరెడ్డి, రైతు సంఘ నాయకుడు సురేష్‌వర్మ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గురవారెడ్డి, నాయకులు మహేష్, ఏకాంబరం, గోవిందయ్య, జనార్ధన్, పరంధామరెడ్డి, రాజేంద్ర, కామేష్, వెంకటరత్నం, నారాయణరెడ్డి, గిరి, కరివరదయ్య, కృష్ణయ్య, రమేష్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాల రూపశిల్పి



నవరత్నాల సంక్షేమ రూపశిల్పి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో పేదల జీవితాల్లో మరింత వెలుగు నింపుతుంది. నవరత్నాలు 2.0 అనిపిస్తోంది. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే విద్య, వైద్యం, వ్యవసాయం, అభివృద్ధి, మహిళా సాధికారత వంటి వాటికి పెద్దపీట వేశారు. సీఎం జగన్ పేదల పక్షపాతి అని మరోసారి నిరుపించారు.

– కృపాలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి, జీడీనెల్లూరు

టీడీపీ వారిని నిలదీయండి

నగరి: ఆపదలో రానివారు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారు.. ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పాలని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని టీఆర్ కండ్రిగలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఓట్ల కోసం అలివికాని హామీలు ఇచ్చి మభ్యపెడుతూ తిరిగే టీడీపీ నేతలు ఇన్నాళ్లు ఎందుకు కనిపించలేదో జనం ఆలోచించాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి అరుదుగా ఉంటారని అలాంటి వారికి మనం అధికారాన్ని ఇస్తే మన భవిష్యత్‌కు మనం బంగారు బాట వేసుకున్నట్లే అన్నారు. అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్, నాయకులు శశికుమార్, అమానుల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో ఆర్‌కే సెల్వమణి

ఓటు అడగడానికి వచ్చి కండువా వేశారు

కార్వేటినగరం: ఓటు అడగడానికి వచ్చిన టీడీపీ వాళ్లు నాకు బలవంతంగా కండువా వేసి వారి పార్టీలో చేరినట్లు ప్రకటనలు చేయడం దారుణమని షణ్ముగం యాదవ్ ఆరోపించారు. శనివారం పద్మసరస్సు గ్రామానికి చెందిన షణ్ముగం యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జీడీనెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీఎం థామస్, టీడీపీ నాయకులు పద్మసరస్సులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన యువ నాయకుడిగా ఉన్న తన ఇంటి వద్దకు వచ్చి ఓటు అభ్యర్థించారని, తాను వైఎస్సార్‌సీపీ నాయకుడని, టీడీపీకి ఓటు వేయలేనని చెప్పడంతో పథకం ప్రకారం వెంటనే కండువా కప్పి పైశాచిక ఆనందం పొందారన్నారు. బలవంతంగా పసుపు కండువా కప్పి శునకానందం పొందడంలో టీడీపీకి మించిన వారు లేరని, వాపును కూడా బలుపుగా ఆనందించడం వారికి పరిపాటిగా మారిందని ఆరోపించారు. ''నేను నా ప్రాణం ఉన్నంత వరకూ వైఎస్సార్‌సీపీలోనే ఉంటా.. నాకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పలు పథకాలు అందుతున్నాయి.. నన్ను సంక్షేమాల ద్వారా ఆర్థికంగా ఆదుకున్న జగనన్నతోనే నా పయనం.. నా పై బురదచల్లి రాజకీయంగా ఒంటరివాన్ని చేయడానికి చూస్తున్న టీడీపీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయి'' అని షణ్ముగం హెచ్చరించారు. ఓటు కోసం వచ్చి బలవంతంగా కండువా కప్పి పార్టీలో చేరినట్లు ఎల్లో మీడియాల్లో ప్రచురించుకునే ధోరణిని టీడీపీ నాయకులు మానుకోవాలని హెచ్చరించారు.


వైఎస్సార్‌సీపీ నాయకుడు షణ్ముగంకు బలవంతంగా కండువా కప్పిన టీడీపీ నేతలు

దౌర్జన్యాలు చేస్తే సహించం

గంగాధర నెల్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోకి ప్రచారానికి వెళ్తుంటే తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు అడ్డుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, పద్ధతి మార్చుకోకపోతే సహించేది లేదని చిత్తూరు జిల్లా రైతు విభాగం సంఘ అధ్యక్షుడు కేఆర్ వెంకటరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గంగాధరనెల్లూరు మండలంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నేతలను, వెళ్లిన వాహనాలను రాత్రుల్లో మద్యం సేవించి ఒగ్గువారిపల్లికి చెందిన కిరణ్ నాయుడు, ధనుంజయ నాయుడు, ఈదరపల్లం గ్రామానికి చెందిన లక్ష్మీపతి నాయుడు తదితరులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు వారి గ్రామాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఇలా చేస్తే తాము కూడా సహించేది లేదని హెచ్చరించారు. ప్రచారాన్ని అడ్డుకునే వారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. జీడీనెల్లూరు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారని, అవి గిట్టని కొందరు టీడీపీ వారు ఇలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆలయాలకు పునరుజ్జీవం పోయడంలో సీఎం జగనన్న, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి సహకారం మరువలేనిదన్నారు. నియోజకవర్గంలో దాదాపు 200 ఆలయాలను కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశారన్నారు. అలాగే గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.


మాట్లాడుతున్న వెంకట రెడ్డి